



సత్తుపల్లి : రామానగరంలో బారులు తీరిన ఓటర్లు, బేతుపల్లి, రుద్రాక్షపల్లిలో బారులు తీరిన ఓటర్లు

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు
- గ్రామాల్లో పోటెత్తిన యువత, మహిళలు

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, దివ్యాంగులు, బాలింతలు, యువకులు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ అధికారులు ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. సత్తుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. సత్తుపల్లి నియోజకర్గంలో 85.27శాతం, వైరా నియోజకవర్గంలో 80.57 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సత్తుపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ, ఆయన సతీమణి మహాలక్ష్మి, కుమారులు తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గురువారం సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. కొణిజర్ల మండలంలో సుమారు 89 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. **- నమస్తే నెట్‌వర్క్**





సత్తుపల్లి : వృద్ధులను తీసుకువస్తున్న బీఎల్‌వోలు



సత్తుపల్లి టౌన్ : పట్టణంలో బారులు తీరిన ఓటర్లు




కల్లూరు : ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులు





పెనుబల్లి, తల్లాడలో ఓటు వేసిన వృద్ధులు





పెనుబల్లి : పోలింగ్ కేంద్రం బారెలు తీరిన మహిళలు, తల్లాడ : పినపాకలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు, ఓటర్‌స్లిప్‌లు చూపుతున్న ఓటర్లు






వైరా టౌన్ : బారులు తీరిన మహిళా ఓటర్లు, వేంసూరు : పోలింగ్ స్టేషన్‌లో బారులు తీరిన ఓటర్లు, పోలింగ్ కేంద్రం వద్ద పరామర్శిస్తున్న సండ్ర






కొణిజర్ల : ఓటు వేసేందుకు వస్తున్న దివ్యాంగుడు, పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు, కొణిజర్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, ఓటర్లతో మాట్లాడుతున్న ఎంపీ నామా, పక్కన రాములునాయక్





కారేపల్లి : పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు, ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్నారైలు, పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న తహసీల్దార్






కారేపల్లి : సహాయకుడితో ఓటు వేసేందుదు వస్తున్న దివ్యాంగుడు, పోలింగ్ కేంద్రంలో వైద్యసిబ్బంది, కొణిజర్ల : యువతులతో మాట్లాడుతున్న ఎంపీ నామా, తల్లాడ : ఓటర్లకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్న సిబ్బంది